క్లుప్తంగా

ప్లాస్టిక్ నియంత్రణకు సహకరించాలి

• ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి: ప్లాస్టిక్ వస్తువులు వినియోగించడం వాటి వ్యర్థాల వల్ల పర్యావరణానికి ప్రమాదం పొంచివుందని ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో ప్లాస్టిక్ వ్యర్థాలపై, సోషల్ మీడియా, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమానికి ఐఐటీ మైనింగ్ బాంబే పూర్వవిద్యార్థి శ్రీనివాసరావు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..నాసిరకం ప్లాస్టిక్ సంచులు వాడటంతో పర్యావరానికి పెద్ద ప్రమాదం పొంచివుందన్నారు. కట్టడి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఉమాదేవి, ఉపాధ్యాయులు పద్మావతి, పుష్పకుమారి, జ్యోతి, కల్పన, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

'కేటీఆర్‌కు సీఎంతో పోలికా'

• ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి: నియోజవర్గంతో పాటు రాష్ట్రంలో జరిగిన అభివృద్ధికి చర్చకు సిద్ధమేనా? అంటూ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు సవాళ్లు విసిరారు. మంగళవారం వనపర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ గడచిన 18 నెలల కాలంలో 3,863 మందికి చెక్కులను అందజేశారన్నారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

పాన్‌గల్: వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ సీజనల్ వ్యాధులపై వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉంటూ వాటి నివారణపై ప్రజలకు చైతన్యం చేయాలని పీహెచ్‌సీ డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. డ్రైడేలో భాగంగా మంగళవారం గోప్లాపూర్ గ్రామంలో వైద్యసిబ్బందితో కలిసి ఆయన కాలనీలోని పర్యటించారు. కార్యక్రమంలో రాంచందర్, సతీష్ పాల్గొన్నారు.

హమాలీ సంఘానికి విశ్రాంత భవనం

మదనాపురం: మదనాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ హమాలీ సంఘం సభ్యులకు విశ్రాంతి భవనం మంజూరు కావడంతో మంగళవారం ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డిని సంఘం సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్, నాయకులు పోతుగంటి రాములు, తిర్మలాయపల్లి తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరగాళ్లతో జాగ్రత్తగా ఉండాలి

వనపర్తి రూరల్: సైబర్ నేరగాళ్లతో విద్యార్థులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ రామకృష్ణ అన్నారు. మంగళవారం శ్రీరంగాపురం కేజీబీవీ పాఠశాలల్లో ఎస్ఓ వాణి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఎస్ఐ మాట్లాడారు. సెల్‌ఫోన్ వినియోగం, సైబర్‌నేరాలు తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిశుభ్రత పాటించాలి

వనపర్తిటౌన్: ప్రతిఒక్కరూ పరిశుభ్రత పాటించాలని, ఇంటి పరిసరాలను, కాలనీని పరిశుభ్రంగా ఉంచుకుంటే ఎలాంటి సీజనల్ వ్యాధులు దరిచేరవని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు అన్నారు. ఈ మేరకు మంగళవారం జిల్లాకేంద్రంలో 100 రోజుల కార్యాచరణ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉమా మహేశ్వర్‌రెడ్డి, డీఎంసీ బాలరాజు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ల అందజేత

ఖిల్లాఘనపురం: మండలంలోని పలు గ్రామాలకు చెందిన వ్యక్తులు పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను మంగళవారం ఇన్‌చార్జి ఎస్సై జయన్న, ఏఎస్సై సత్యనారాయణగౌడ్ బాధితులకు అందజేశారు.. ఇటీవల సెలఫోన్లను పోగొట్టుకున్న బాధితులకు రికవరీ చేసి అందజేశామన్నారు.

'పేదల పక్షాన పోరాడేది సీపీఐ'

గోపాల్‌పేట: పేదల పక్షాన పోరాడి వారికి అండగా నిలబడేది సీపీఐ పార్టీయేనని నియోజకవర్గ కార్యదర్శి రమేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో పార్టీ మండల మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రమజీవుల తరపున పోరాటం చేస్తోందన్నారు. కార్యక్రమంలో పట్టణ సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యుడు చంద్రయ్య పాల్గొన్నారు.

కడీల ధ్వంసం

పాన్‌గల్: పొలం హద్దు కడీలను ధ్వంసం చేసిన సంఘటనపై మంగళవారం కేసు నమోదైనట్లు హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం.. మండలంలోని దావాజిపల్లి గ్రామానికి చెందిన పర్వత్‌రెడ్డి శేఖర్‌రెడ్డి తన కుమారుడు మాధవరెడ్డితో కలిసి మంగళవారం పొలంలో తుకం చల్లుతుండగా, సోదరుడు పర్వత్‌రెడ్డి నాగిరెడ్డి, భార్య లలితమ్మ, కుమారుడు విష్ణువర్ధన్‌రెడ్డి, యుగంధర్‌రెడ్డి నల్గురు కలిసి అక్రమంగా పొలంలోకి ప్రవేశించి తుకం చల్లకుండా అడ్డుకుంటూ దూషించి చంపుతామని బెదిరించారు. అనంతరం కడీలను ధ్వంసం చేసి భయభ్రాంతులకు గురిచేశారన్నారు. శేఖర్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నల్గురిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.

వేతనాలు అందక వెతలు



వేతనాల కోసం పాన్‌గల్‌లో కార్మికుల ధర్నా (ఫైల్)

• మూడునెలలుగా అందని జీతాలు
• కార్మికులకు తప్పని ఎదురుచూపులు

పాన్‌గల్: గ్రామాల స్వచ్ఛతలో కీలక పాత్ర పోషిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు గత ఏప్రిల్, మే, జూన్ మూడు నెలలుగా జీతాలు అందడం లేదు. కుటుంబపోషణ భారమై ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న వాటర్‌మెన్‌లు, డ్రైవర్లు, కారోబార్‌ల పరిస్థితి కూడా ఇదే విధంగా ఉంది. పల్లెల ప్రగతే దేశ అభివృద్ధికి సూచిక అనే నానుడికి భిన్నంగా పాలన కొనసాగుతోందని పలువురు వాపోతున్నారు. చాలీచాలని వేతనాలతో తమ బతుకుబండిని లాగుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన స్వచ్ఛ సర్వేక్షణ్, పల్లెప్రగతి తదితర కార్యక్రమాల్లో కార్మికులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. శ్రమను గుర్తించి అధికారులు తక్షణమే వేతనాలు ఇవ్వాలని కోరుతున్నారు.

మండలాల వారీగా పారిశుద్ధ్య కార్మికులు

మండలం	జీపీల సంఖ్య	కార్మికుల సంఖ్య
పాన్‌గల్	28	113
చిన్నంబావి	17	65
వీపనగండ్ల	14	59

ప్రస్తుతం నెలకు రూ.9,500 చెల్లిస్తున్నారు. పెరిగిన రోజు వారీ ఖర్చుల రీత్యా వేతనాలు పెంచాలంటూ డిమాండ్ చేస్తున్నారు.జీతాలపెంపు విషయమై అనేకమార్లు అధికారులకు వినతులు సమర్పించినా, ధర్నాలు చేసిన ఫలితం లేదంటూ ఆందోళన చెందుతున్నారు. పిల్లల చదువులకు, అత్యవసరాలకు, పెళ్లిలకు వేతనాలు సరిపోక అప్పులు చేయాల్సి వస్తోందని పలువురు ఉద్యోగులు వాపోతున్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలని..

కాంగ్రెస్ ప్రభుత్వం తమ సమస్యలపై దృష్టి సారించి, తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు. కనీస వేతనం రూ.20వేలు చెల్లించి, ఉద్యోగభద్రత, ప్రమాదబీమా వంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో జీతాలపెంపు, ఉద్యోగ భద్రత, పదోన్నతులపై నెలల తరబడి నిరసన తెలిపినా తమను ఎవరూ గుర్తించలేదంటూ వాపోతున్నారు.



మాందాపూర్‌లో పైపులైన్ మరమ్మతు చేస్తున్న కార్మికులు (ఫైల్)

కుటుంబ పోషణ భారం



జీతాలు రెగ్యులర్‌గా అందకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారింది. అధికారులు, మా సమస్యను త్వరగా పరిష్కరించి అదుకోవాలి. వేతనాలు కనీసం రూ.20వేల వరకు పెంచాలి. నెలనెలా నిత్యావసరాలు అందజేస్తే బాగుంటుంది.

అర్జునయ్య, పారిశుద్ధ్య కార్మికుడు, పాన్‌గల్

ఇబ్బందులు పడుతున్నాం



మూడునెలలుగా జీతాలు రావడం లేదు. గత్యంతరం లేక ఇందులోనే కొనసాగుతున్నాం. సరుకులు కొనలేని దుస్థితిలో జీవితాలు వెళ్లదీస్తున్నాం. అప్పులు సైతం పుట్టడం లేదు. మా ఉన్నతాధికారులు స్పందించి ఇబ్బందులు తొలగించాలి.

బాలకృష్ణ, పారిశుద్ధ్య కార్మికుడు

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం



జీపీ కార్మికుల వేతనాలు మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న మాట వాస్తవమేనని, ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. ప్రభుత్వం నిధులు మంజూరు చేయగానే కార్మికుల ఖాతాలల్లో జమ చేస్తాం.

గోవింద్‌రావు, ఎంపీడీఓ, పాన్‌గల్

మహిళా సాధికారతే ధ్యేయం

ఆత్మకూర్: మహిళా సాధికారతే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకెళ్తుందని ఎంపీడీవో శ్రీపాద్, ఏపీఎం సక్రూనాయక్ అన్నారు. మంగళవారం స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఇందిరా మహిళాశక్తి సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు ప్రశాంతి, సీసీలు అంజనేయులు, అన్వర్‌పాషా తదితరులు

వీపనగండ్ల: ప్రభుత్వం మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతుందని, వాటిని సద్వినియోగం చేసుకున్నప్పుడే మహిళలు ఆర్థికంగా బలపడతారని మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు ఎత్తం చిట్టెమ్మ, ఏపీఎం బిచ్చన్న అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సమైక్య కార్యాలయంలో ఇందిరా మహిళాశక్తి విజయోత్సవ సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గోవర్ధనగిరి గ్రామానికి చెందిన పౌల్ట్రీ మదర్‌యూనిట్ సభ్యులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో అకౌంటెంట్ శ్రీలత, పలువురు బుక్‌కీపర్లు పాల్గొన్నారు.

మదనాపురం: మహిళా సంఘాలు బ్యాంకు ద్వారా పొందిన రుణాలకు తిరిగి వడ్డీ వాపసు పొందడం చాలా సంతోషకరమని మహిళా సమాఖ్య అధ్యక్షురాలు జయలక్ష్మి అభిప్రాయపడ్డారు. మంగళవారం మండల సమైక్య కార్యాలయంలో మండల స్థాయి ఇందిరా మహిళాశక్తి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీపీఎం ఆనంద్, కార్యదర్శి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



ఆదర్శ సంఘం సభ్యులను సన్మానిస్తున్న సమైక్య అధ్యక్షురాలు ప్రశాంతి

అమరచింత: మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఏపీఎం కృష్ణవేణి అన్నారు. మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య భవనంలో మంగళవారం ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సంబరాలను జరుపుకొన్నారు. కార్యక్రమంలో అధ్యక్షురాలు వెంకటమ్మ, సీసీలు బీసన్న, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేటి సమ్మెను జయప్రదం చేయండి

వనపర్తి రూరల్: జిల్లాకేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు మున్సిపల్ ఉద్యోగులతో సమావేశం నిర్వహించి కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి సార్వత్రిక సమ్మె కు పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు. బుధవా రం జిల్లా కేంద్రంలో ఉదయం 10 గంటలకు పాలిటెక్నిక్ ఆవరణలో చేరుకొని పట్టణ పురవీధుల గూండా ర్యాలీలో పాల్గొనాలని ఆయన తెలిపారు. అన్ని రంగాల కార్మికులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

సమ్మెను విజయవంతం చేయాలి

వీపనగండ్ల: కార్మికుల హక్కుల సాధన కోసం నేడు నిర్వహించనున్న సమ్మెలో కర్షకులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి బాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రవిప్రసాద్, వెంకటయ్య, ఆశన్న, ఈశ్వర్, వెంకటేశ్వర్లుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.


అమరచింత: సార్వత్రిక సమ్మెను విజయవంతం చేద్దామని డీవైఎఫ్ఐ, సీపీఎం, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు మంగళవారం వేర్వేరు ప్రకటనల్లో కోరారు. కార్మికుల జీవితాను ఆగంచేసే జీఓలతో పాటు చట్టాలను సైతం ఉపసంహరించుకోవాలన్నారు. నేటిసమ్మెలో ప్రతికార్మికుడు స్వచ్ఛందంగా పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో రాఘవేంద్ర, చంటి, జీఎస్ గోపి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీవైఎఫ్ఐ నాయకులు

వనపర్తి రూరల్: ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా, ఉద్యోగ, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బుధవారం చేపట్టే అఖిల భారత సార్వత్రిక సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని జిల్లా బీమా ఉద్యోగుల సంఘం కార్యదర్శి బీసన్న మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. బీమా చట్ట సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలని, బీమా ప్రీమియంపై జీఎస్టీ ఎత్తివేయాలని, ప్రభుత్వ, సాధారణ బీమా కంపెనీలను విలీనం చేయడం సరి కాదని, క్లాస్–3, 4 ఉద్యోగ నియామకాలు తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేశారు. సమ్మెలో అన్నిరంగాల కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఆరోగ్యసేవలపై సమగ్ర సర్వే



వనపర్తి రూరల్: జిల్లా కేంద్రంలోని మాతాశిశు సంరక్షణ కేంద్రంలో మంగళవారం ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆసుపత్రిని సందర్శించి మహిళలు, బాలింతలతో మాట్లాడారు. అనంతరం ఆసుపత్రిలో అందుతున్న ఆరోగ్యసేవలను అడిగి సర్వేను నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి లక్ష్మి సర్వేలో వెల్లడైన పలు సమస్యలపై ఆర్ఎంఓతో సమావేశమై వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రేడియాలజిస్ట్ కీలక సిబ్బందిని ప్రస్తుతం కాంట్రాక్టు ప్రాతిపాదికన విధులు నిర్వహిస్తున్నారన్నారు. దీంతో సేవల్లో కొంత అసంతృప్తి నెలకొంటున్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు సాయిలీల, కవిత, ఉమా తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో పని చేయాలి

వనపర్తిటౌన్: సమన్వయంతో అధికారులు పని చేస్తేనే పురపాలికకు ఆదాయం పెరుగుతుందని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన చాంబర్‌లో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మున్సిపల్ ఆదాయాన్ని పెంచేందుకు అధికారులు సమన్వయం అవసరమన్నారు.

ప్రభుత్వ కళాశాలల్లో మెరుగైన విద్య

ఆత్మకూర్: ప్రభుత్వ కళాశాలల్లో మెరుగైన విద్యను అందిస్తున్నామని తల్లిదండ్రులు తమపిల్లలను ప్రైవేట్ కళాశాలలకు కాకుండా ప్రభుత్వ కళాశాలల్లో చేర్పించాలని అధ్యాపకులు కోరారు. మంగళవారం మండలంలోని గ్రామాల్లో అధ్యాపకులు ఏకే కురుమూర్తి, లలిత, వీణ, స్వాతి, సునయన బృందం ఇంటింటికివెళ్లి విద్యార్థులను ప్రభుత్వ కళాశాలలో చేర్పించాలని అభ్యర్థించారు. ఉచితవిద్య, పాఠ్యపుస్తకాలు, స్కాలర్‌షిప్‌లు అందిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

అసత్య ప్రచారాలు చేయొద్దు

చిన్నంబావి: పోలీసుల పై సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారా లు చేయొద్దని ఎస్ఐ జగన్మోహన్ తెలిపారు. మండలంలోని వెల్గురు గ్రా మానికి చెందిన రమేశ్ అతని కుమారుడు ఆ నంద్ చిన్నమారు గ్రామానికి చెందిన బాలపీ రు, కుర్మయ్యలకు చెందిన కాలువ తవ్వే విషయంలో ఇరువురు గొడవ పడడంతో ఇరు వర్గాలపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు. ఇదే విషయంపై కొంతమంది సామాజిక మాధ్యమాల్లో పోలీసులపై అకారణంగా అసత్య ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. చట్ట ప్రకారం వారివురిపై కేసులను నమోదు చేసి శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కానీ కొంతమంది కావాలనే పోలీసులను ఒక వర్గానికి, ఒక పార్టీకి అంటకడుతున్నారని, అది మంచిపద్ధతి కాదని హెచ్చరించారు. తాము శాంతి భద్రతలు, క్రిమినల్ కేసులపై కఠినంగా వ్యవహరిస్తామని అంత మాత్రన ఇలా అసత్య ప్రచారాలను చేయొద్దన్నారు. ఇలాగే ప్రవర్తిస్తే వారిపై పోలీసుల విధులకు అంటంకం కలిగించడం భావించి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

ఆయిల్‌పాం సాగుపై దృష్టి సారించాలి

పాన్‌గల్: రైతులు ఒకే పంటను సాగు చేయకుండా ప్రభుత్వం అందించే సబ్సిడీని సద్వినియోగం చేసుకుంటూ ఆయిల్‌పాం సాగు చేయాలని ఏడీఏ తిప్పేస్వామి రైతులకు సూచించారు. మంగళవారం మండలకేంద్రంలోని రైతువేదికలో రైతునేస్తంలో పాల్గొని మాట్లాడారు. ఆయిల్‌పాం సాగుతో నీటిని ఆదా చేయడంతో పాటు అంతరపంటల సాగుద్వారా మరింత ఆదాయం వస్తుందన్నారు. అంతకుముందు శాస్త్రవేత్తలు అధికసాంద్రత కలిగిన పత్తిసాగు, ఆయిల్‌పాం సాగు, ఖరీఫ్‌సాగులో మెళకువలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు అందించినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఓ రాజవర్ధన్‌రెడ్డి, ఏఈఓలు పాల్గొన్నారు.

పింఛన్లు మంజూరు చేయరూ..

అమరచింత: పెండింగ్‌లో ఉన్న పెన్షన్‌లను వెంటనే మంజూరు చేయాలని మండల దివ్యాంగుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ రవికుమార్ యాదవ్‌కు మంగళవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు రామాంజనేయులు మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న పెన్షన్‌లు మంజూరు చేయకపోవడం ద్వారా ఆర్థికంగా ఇబ్బందికి గురవుతున్నారన్నారు.దివ్యాంగుల కార్పొరేషన్‌ను బలోపేతం చేసి ఆదుకోవాలని కోరారు.రాష్ట్రవ్యాప్తంగా 43లక్షల మంది దివ్యాంగులు ఉన్నారని, వీరిలో చేయూత పెన్షన్‌కోసం 24లక్షల85 వేల మంది దరఖాస్తు చేసుకున్నా, ఇప్పటివరకు మంజూరు చేయకపోవ డం విడ్డూరమన్నారు. కార్యక్రమంలో కళానందం, అనిల్, నాని, గోపాల్, బ్రహ్మం పాల్గొన్నారు.

మహాసభలు విజయవంతం చేద్దాం

గోపాల్‌పేట: మైనార్టీలకోసం ముందుండి నడిచే ఏకైక ఆవాజ్ సంఘమని ఈనెల 13, 14న గద్వాలలో నిర్వహిస్తున్న రాష్ట్ర మూడో మహాసభలను విజయవంతం చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షుడు జబ్బార్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో మహాసభల కరపత్రం ఆవిష్కరించారు. దేశంలో బీజేపీపాలిత రాష్ట్రాల్లో మైనార్టీలపై విచ్చలవిడిగా దాడులు జరుగుతున్నాయన్నారు.

ఘనంగా వైఎస్సార్ జయంతి



కొత్తకోటలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

వనపర్తి రూరల్: వనపర్తి, పెబ్బేరు, శ్రీరంగాపురం మండల కేంద్రాల్లో ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డా. వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని మంగళవారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. మండలంలో పెద్దగూడెం గ్రామంలో వైఎస్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. శ్రీరంగాపురంలో మండల కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ చౌరస్తాలో, పెబ్బేరులో సుభాష్ చౌరస్తాలో వైఎస్‌ఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

కొత్తకోట రూరల్: మరుపురాని మహానేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నారు. మంగళవారం వైఎస్‌ఆర్ జయంతి సందర్భంగా పట్టణ సమీపంలో ఆయన విగ్రహానికి కాంగ్రెస్ నాయకులతో పాటు వైఎస్‌ఆర్ అభిమానులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. ఆరోగ్యశ్రీతో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన గొప్ప వ్యక్తిఅని వైఎస్‌ఆర్ అని కొనియాడారు. కార్యక్రమంలో పి.కృష్ణారెడ్డి, ఎన్‌జె. బోయేజ్, శ్రీనివాసులు, శ్రీనివాస్‌రెడ్డి, బీచుపల్లియాదవ్, డాక్టర్ బాబు, ఎల్లంపల్లి నరేందర్‌రెడ్డి ఉన్నారు.

మదనాపురం: మండల కేంద్రంలో వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వడ్డేకృష్ణ, గోపాలకృష్ణ, రామచంద్రయ్య సత్యశీలారెడ్డి, వేమన్న తదితరులు పాల్గొన్నారు.



పెబ్బేరులో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

పరిశుభ్రత అందరి బాధ్యత

ఆత్మకూర్: పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యతని ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించి వ్యాధులను దరిచేరకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్ శశిధర్ అన్నారు. మంగళవారం వందరోజుల ప్రణాళికలో భాగంగా వార్డులో సిబ్బందితో కలిసి పారిశుద్ధ్య కార్యక్రమాలను పర్యవేక్షించారు. వర్షాల కారణంగా నివాసాల పరిసరాల్లో వర్షపు నీరు చేరి దోమలు వ్యాప్తి చెందే అవకాశాలున్నాయన్నారు. నిత్యం ఫాగింగ్ చేపడుతున్నామని, తాగునీటికి ఇబ్బందులు రాకుండా పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్‌ఎడ్యుకేటర్ సురేందర్‌గౌడ్, పురపాలిక సిబ్బంది తదితరులు ఉన్నారు.

పట్టణాభివృద్ధికి సహకరించాలి..

పట్టణంలో ఆయా వార్డుల్లో సమస్యలను తెలుసుకుని ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని కమిషనర్ తెలిపారు. పట్టణాభివృద్ధే ధ్యేయంగా ముందుకెళ్తున్నామని అన్నారు. మంగళవారం వార్డుల అధికారుల సమావేశంలో సూచనలు అందించి వార్డుల్లో పర్యటించారు. ఈ కార్యక్రమంలో అధికారులు యూనీస్‌రెడ్డి, అనూషా, మోహన్, కాశన్న, ముబ్బషీర్ తదితరులు ఉన్నారు.



నిల్వనీటిని పారబోయిస్తున్న అధికారులు

బూటకపు హామీలతో మోసం చేసిన కాంగ్రెస్

వనపర్తి రూరల్: బూటకపు హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్‌కు స్థానిక ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పెబ్బేరు పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు దిలీప్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలో రెండోవార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బూటకపు హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని స్థానిక ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని సూచించారు. అధికారం కోసం ఇచ్చిన హామీలను తిలోదకాలు ఇచ్చిందని ఆరోపించారు. బీఆర్ఎస్ అభ్యర్థులకు ఓటువేసి గెలింపిచాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాయినాథ్, కర్రెస్వామి, చిన్నెల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు దిలీప్‌కుమార్ రెడ్డి

కేజీబీవీలో సమస్యలు పరిష్కరించండి

అమరచింత: కేజీబీవీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించడంలో అధికారులు విఫలమయ్యారని ఏబీవీపీ పట్టణ అధ్యక్షుడు రాజేశ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాయికుమార్ ఆరోపించారు. మంగళవారం కేజీబీవీని సందర్శించి వారు మాట్లాడుతూ.. విద్యార్థినులకు సరిపడా ఆహారం అందించడం లేదని, అంతే కాకుండా వంట ఏజెన్సీ మహిళలు విద్యార్థులను తిడుతున్న సంబంధిత ఎస్ఓ పట్టించుకోకపోవడం దారుణంగా ఉందన్నారు. కార్యక్రమంలో అఖిల్, అరవింద్, విఘ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

సర్కారు బడుల్లో నాణ్యమైన బోధన

వనపర్తి రూరల్: ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడుల్లో మెరుగైన బోధన అందుతుందని ఎంఈఓ మద్దిలేటి అన్నారు. మంగళవారం మండలంలోని పెద్దగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో హెచ్ఎం వరలక్ష్మి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎంఈఓ పాల్గొని మాట్లాడారు. వార్షిక పరీక్షల ఫలితాల్లో ఉత్తమమార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులకు గ్రామస్తుడు శివరాజు ట్రాన్స్‌కో ఎస్ఈ ప్రథమస్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.10,116, రెండో విద్యార్థికి రూ.5వేలు, మూడో విద్యార్థికి రూ.3వేలు అందజేసి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నిత్యం విద్యార్థులకు పాఠశాలలకు పంపించండి

ఖిల్లాఘనపురం: నిత్యం విద్యార్థులను పాఠశాలలకు పంపించాలని మామిడిమాడ ఉన్నత పాఠశాల హెచ్ఎం చెన్నప్ప అన్నారు. మంగళవారం పాఠశాలలో పదో తరగతి విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత సంవత్సరం వచ్చిన ఫలితాలకంటే మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రయత్నం చేయాలన్నారు. పదో తరగతి విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలలకు వచ్చేలా తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవిశంకర్, శ్రీనివాసులు, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందజేస్తున్న ఎంఈఓ మద్దిలేటి

వీపనగండ్ల: ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అన్నిరకాలా వసతులను కల్పిస్తున్నదని, ప్రభుత్వ బడులను బలోపేతం చేయాల్సిన ఆవశ్యకత ఎంతైన ఉందని విద్యాకమిటీ చైర్మన్ కళావతమ్మ, హెచ్ఎం శ్రీనివాసులు అన్నారు.మంగళవారం తూముకుంట పాఠశాలలో పేరెంట్స్, టీచర్స్ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులను చేరించిన తల్లిదండ్రులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ వెంకటేశ్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గోపాల్‌పేట: విద్యార్థులు పాఠశాలలో ఏం నేర్చుకుంటున్నారు, ఏం చేస్తున్నారనే విషయాలను తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని పొలికేపాడు జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం ఈశ్వరాచారి అన్నారు. మంగళవారం విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు.

మహిళ అదృశ్యం.. కేసు నమోదు

గోపాల్‌పేట: మహిళ అదృశ్యమైన ఘటన మండలంలో మంగళవారం చోటు చేసుకున్నది. ఎస్సై రజిత వివరాల మేరకు.. రేవల్లి మండలంలోని గొల్లపల్లికి చెందిన బొచ్చు సుభద్ర, ఆమె కూతురు నందిని తన నివాసంలో మధ్యాహ్న సమయంలో నిద్రపోయారు. సుభద్ర లేచి చూసేసరికి కూతురు నందిని కనిపించలేదు. బంధువుల ఇండ్లలో వెతికినా ఆచూకీ లభించలేదు. మహిళ మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.